# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## విభిన్న ప్రతిభావంతులను అభివృద్ధి చేయడమే ధ్యేయం



**నెల్లూరు,డిసెంబరు5 ప్రభాతవార్త-విద్య** సమాజంలో విభిన్న ప్రతిభావంతులను స్వయంగా బ్రతికేందుకు వారిని అన్ని విదాలా అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్నీ చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కెవిఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. సమగ్రశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో సోమవారం నరగంలోని స్థానిక పొదలకూరు రోడ్డు జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో వైకల్యనిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొని పారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులపాటూ ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈ వైకల్యనిర్ధారణ నిర్వహించనునా న్నమని ఇందులో అవసరమైన వారికి పరీక్షలు చేసి ఉపకరణాలను అందజేయటం జరుగుతుందన్నారు. 2009విద్యాహక్కు చట్టం వచ్చిన తరువాత దివ్యాంగులు అందరూ తప్పనిసరిగా విద్యను అభ్యసించేందుకు వీలుగా ప్రతి పాఠశాలలో ర్యాంపులు నిర్వహించటం జరిగిందన్నారు. అలాగే ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం, ప్రత్యేక రవాణా సదుపాయాన్ని కల్పించామని పేర్కొన్నారు. విబిన్ని ప్రతిభావంతులు అందరూ తప్పనిసరిగా యుడిఐసి కార్డును కలిగి ఉండాలని , ఈ కార్డు ద్వారా ఉద్యోగాలలో మూడుశాతం రిజర్వేషన్‌ను అనేక సంక్షేమపథకాలను పొందే వీలు ఉంటుందన్నారు. జిల్లాలోని అందరూ విబిన్న ప్రతిభావంతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమగ్రశిక్ష ఏపిసీ ఉషారాణి మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఈనెల 10వ తేదీ వరకు ఈ శిబిరాలని నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలోని అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ నాగరాజు కుమారి, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డిఆర్డీఏ, డ్వామా పిడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, బెసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్వాస వరకు పవన్ అభిమానిగానే ఉంటా




**నెల్లూరు,డిసెంబరు5 ప్రభాతవార్త-విద్య** తద తుదిశ్వాస విడిచేవరకు పవర్‌స్టార్ అభిమానిగానే ఉంటానని టాలీవుడ్ ప్రముఖ నృత్యదర్శకుడు జానీమాస్టర్ పేర్కొన్నారు. జనసేన జిల్లా ప్రదానకార్యదర్శి గునుగుల కిషోర్ ఆధ్వర్యంలో నగరంలోని స్దానిక 51వ డివిజన్ కపాడిపాలెం లో నిర్వహించిన పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మెగా అభిమానులతో మాట్లాడారు. మోగా అబిమానినైన తనను కెరియర్ ప్రారంభంలో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఇచ్చిన చేయూత మరువలేనిదన్నారు. సమాజంలో ఎంతో మంది డబ్బు సంపాదించేవారు, ఉన్నత స్థితిలో ఉన్నవారు, వ్యాపారులు ఉన్నారని, అయితే సమాజం కోసం తన విలాసమంతమైన జీవితాన్ని, స్టార్‌డమ్‌ను వదిలేని ప్రజాసేవ కోసం వచ్చిన ఒకే ఒక్క రియల్‌హీరో పవన్‌కళ్యాణ్ అని కొనియాడారు. అంతని ఉత్తమ ప్రజా సేవకునికి ప్రజలు రానున్న ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. తాను చిన్నతనంలో నెల్లూరు నగరంలో నివాసం ఉన్నామని, నగరంతో ఆయన కు విడదీయరాని అనుభందం ఉందన్నారు. అనంతరం జనసేన నాయకుడు గునుగుల మాట్లాడుతు కష్టపడి పనిచేస్తే ఉన్నత శికరాలకు చేరుతారు అనే నానుడికి ప్రత్యక్ష్యనిదర్శనం జానీ మాస్టర్‌జీవితమేనన్నారు. సాదారణ మద్యతరగతి కుటంబంలో పుట్టిని ఆయన అంచలంచలుగా ఎదుగుతూ నేడు దేశంలోనే ప్రఖ్యాతగాంచిన నృత్యదర్శకుని స్థాయికి ఎదగటం జిల్లాకే గర్వకారణమన్నారు.ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజలను నరకం చూస్తున్నారని దీనిని నివారించేందుకు తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు ప్రజలు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం జనసేన ఆధ్వర్యంలో జానీ మాస్టర్‌ను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్, ఫయాజ్, కంతార్, రమేష్, వెంకటేశ్వర్లు ,సురేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా చాటిన సింహపురీయుడు



**నెల్లూరు,డిసెంబరు5 ప్రభాతవార్త-విద్య** ధాయిలాండ్ దేశంలో నవంబరు 29నుండి డిసెంబరు 4వ తేదీవరకు జరిగిన ఏషియన్ జూనియర్స్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో మన దేశం తరపున ప్రాతినిత్యం వహించిన సింహపురి క్రీడాకారుడుఅనీష్ డానీ రజిత పతకాన్ని కైవశం చేసుకుని అంతర్జాతీయపోటీలో సత్తా చాటారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ముక్కాలద్వారకానాద్ మాట్లాడుతు నెల్లూరు నుండి అంతర్జాతీయ పోటీల్లో పోటీచేసిన ప్రధమ క్రీడాకారుడు అనీష్ డానీ నే నని కొనియాడారు. సెమీఫైనల్‌లో డానీ చైనీస్ క్రీడాకారుడు లీయు-జూయి పై 8-21,21-12,21-12తో గెలిచి, అదేదేశ క్రీడాకారుడు చుంగ్-హ్సి యాంగ్‌తో ఫైనల్స్‌లో తలపడి రజిత పతకాన్ని కైవశం చేసుకోవటం జరిగిందన్నారు. అనీష్ డానీ క్రీడాప్రస్థానం నెల్లూరులో తమ అసోసియేషన్ ప్రారంభించిన రెసిడెన్షియల్ క్యాంప్‌ద్వారా ప్రారంభమై నేడు అంతర్జాతీయస్ధాయలో రాణిచటం జిల్లాకే గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో డానీ మరిన్ని విజయాలు సాధించి దేశ కీర్తిని ప్రతిభించాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ తరపున మరిన్ని రాయితీలు కల్పించనునా న్నమన్నారు.డానీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అసోసియేషన్ నిర్వాహకులు దూడల సుధాకర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందిపై డిఎల్‌పిఒ అసహనం



**సీతారామపురం డిసెంబర్ 5 ప్రభాతవార్త** సచివాలయ సిబ్బంది తమ విధులలో నిర్లక్ష్యం తగదని ఆత్మకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి కె రమణయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం తనిఖీ చేసి కార్యాలయంలో సిబ్బంది ఎవ్వరు లేకపోవడంతో అసహనంతో వెనుదిరిగారు. అనంతరం సీతారామపురం బిట్-1 బసినేనిపల్లి సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం సంక్షేమపథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.సచివాలయ సిబ్బంది యూనిఫాంతో విధులకు హాజరు కావాలన్నారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు.ఈకార్యక్రమంలో సచివాలయ సిబ ్బంది, తదితరులు పాల్గోన్నారు.

## రైల్వేస్టేషన్లలో అనుమానాస్పద వ్యక్తుల నుంచి వేలిముద్రల సేకరణ



**బిట్రగుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త** గుంతకల్ రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు రైళ్ళలో దొంగతనాలు అరికట్టే క్రమంలో భాగంగా సోమవారం బిట్రగుంట, కావలి రైల్వే స్టేషన్‌లలో అనుమానస్పదంగా తిరిగే వారిని, దొంగతనాలకు పాల్పడే నేరస్తులను గుర్తించి వారి వేలిముద్రలు సేకరించినట్లు జిఆర్‌పి ఎస్ఐ అరుణకుమారి తెలిపారు.ప్రయాణికులు ఇంకా ఎవరైనా అనుమానంగా వున్నారని తమకు తెలియజేస్తే వారిని గుర్తించి వేలి ముద్రలు సేకరిస్తామని ఆమె తెలిపారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం



**వెంకటాచలం డిసెంబర్ 5 ప్రభాతవార్త** క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతోపాటు శారీరక ధృడత్వం కల్గుతుందని విద్యార్థులు విద్య దశలోనే ఎంచుకున్న క్రీడాలపై పట్టుసాదించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు.

వెంకటాచలం మండల పరిదిలోని సరస్వతి నగర్‌లో ఉన్న అక్షర విద్యాలయంలో సీబిఎస్,ఈ,క్లస్టర్ 7వ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గోన్నారు. చిన్న తనం నుంచి విద్యార్థులు క్రీడలపై పట్టు సాదించితే జీవితంతో ఉన్నత స్దాయికి చేరుకోవచ్చుని ద్వారా మంచి గుర్తింపు వస్తుందన్నారు.

అటోర్నమెంట్‌కు ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,రాష్ట్రాలకు చెందిన వివిద సీబిఎఈ,స్కూల్ చెందిన 80 మంది బాలురు,39 మంది బాలికల పాల్గోన్నారు.బాలురు విబాగంలో విన్నర్స్ చిరెక్,హైదరబాద్ విద్యార్దులు రన్నర్స్ నిలిచారు.

బాలికల విభాగంలో విన్నర్స్ డీల్లి పబ్లిక్‌స్కూల్, హైదరబాద్ విద్యార్దులకు రన్నర్స్ నిలిచారు. గెలుపోందిన విద్యార్దులకు మంత్రి కాకాణి చేతులు మీదగా బహుమతలు, మెమోంటోలను అందజేశారు.ఈకార్యక్రములో అక్షర విద్యాలయ ప్రిన్సి పాల్ విద్యార్దులు పాల్గోన్నారు.

# రైతు మేలు కోసమే శాశ్వత భూ హక్కు పత్రాలు




**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** శాశ్వత భూ హక్కు పత్రాల జారీతో భూమి యజమానులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకట నారాయణమ్మలతో కలిసి వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకానికి చెందిన భూకమత పటాల పుస్తకాలు ఆవిష్కరించారు. అనంతరం ఆ పుస్తకాలను పరిశీలించి వాటితో పాటు గ్రామ సర్వేయర్లకు ఉపయోగపడే ఒక బ్యాగు, టోపీ, బూట్లు కలిగిన కిట్లను జిల్లా కలెక్టర్ సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు హనుమాన్ ప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం కింద తొలి దశలో 30 మండలాల్లోని 68 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా భూముల రీసర్వే కార్యక్రమం పూర్తి చేసి భూకమతాల పటాల పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు.

వాటిని ఆయా గ్రామాలకు సంబంధించిన మండలాల తహసీల్దారులకు జాగ్రత్తగా చేరవేయాలన్నారు. ఇకపై గ్రామాల్లో ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాల పరిధిలోనే పారదర్శకంగా భూముల రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో భూ యజమానులకు ఇకపై ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోను ఇటువంటి రీ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

# ఉర్దూ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 12వ డివిజన్ వావిలేటిపాడు ముస్లీం పాళెం నందు రూ.28 లక్షలతో ఉర్దూ పాఠశాల నిర్మాణ పనులకు నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ సోమవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా ఉర్దూ పాఠశాల నిర్మాణాన్ని ప్రారంభించామని తెలిపారు.

పాఠశాలలో అన్ని మౌలిక వసతులను కల్పించి నిర్మాణాన్ని అత్యంత నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని మేయర్ సూచించారు.

ఉర్దూ పాఠశాల నిర్మాణంతో స్థానికంగా ఉన్న నిరుపేద ముస్లీం బాల బాలికలకు సాంప్రదాయ ఉర్దూ బాషలో ప్రావీణ్యంతో పాటు ఉన్నత విద్యకు అవసరమైన అవకాశాలు కల్పించనున్నామని మేయర్ తెలిపారు. మైనారిటీ విద్యార్థుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలతో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సహకారంతో నిర్మిస్తున్న ఉర్దూ పాఠశాలతో ముస్లీం బాలబాలికలు ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని మేయర్ ఆకాంక్షించారు.

అధికారులు, వైసీపీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం రాకకు భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ నెల 7వ తేదీన నెల్లూరుకు విచ్చేస్తున్న దృష్ట్యా భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 7న సాయంత్రం నెల్లూరు రూరల్ పరిధిలోని కనుపర్తిపాడు విపిఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి విచ్చేయుచున్న సందర్భంగా సోమవారం సాయంత్రం ముందస్తు భద్రత సమన్వయం (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజాన్ -ఏఎస్ఎల్) ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, జిల్లా ఎస్పీ సి.హెచ్.విజయరావుతో కలిసి పరిశీలించారు.

కనుపర్తిపాడు జెడ్పీ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన హెలీపాడ్ వద్ద చేపట్టాల్సి న భద్రత ఏర్పాట్లు, కాన్వాయ్ రాకపోకలు, పార్కింగ్, విఐపి అనుమతిపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం విపిఆర్ కన్వెన్షన్ సెంటర్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు.

వీరి వెంట నెల్లూరు నగర మున్సి పల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత, సంయుక్త కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, అదనపు ఎస్పీ హిమావతి, ఐఎస్‌డబ్ల్యూ డిఎస్పీ కె.వి.వి.ఎస్.ప్రసాద్, రూరల్ డీఎస్పీ వీరాంజనేయరెడ్డి, జెడ్పీ సీఈవో చిరంజీవి, నెల్లూరు ఆర్డీవో మలోల, డిటిసి బి.చందర్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బి ఎస్‌ఈలు రంగవరప్రసాద్, అశోక్‌కుమార్, మురళీకృష్ణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్ తదితర జిల్లా అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు



**మనుబోలు, డిసెంబరు 5 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కితాబు ఇచ్చారు. మండలంలోని లక్ష్మీనరసింహాపురం గ్రామంలో సోమవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విచ్చేసి ఆయన మాట్లాడారు. చంద్రబాబునాయుడు ఇదేం ఖర్మ, బాదుడే బాదుడు కార్యక్రమంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఆయన వచ్చి గ్రామాలలో పర్యటించి జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి తెలుసుకోవాలని సలహా ఇచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని మహిళలను, రైతులను అడిగితే ముఖ్యమంత్రి పరిపాలనలో ఎలా అభివృద్ధి జరిగిందో అర్థమవుతుందని వూరికే విమర్శలు, ఆరోపణలు చేయడం తగదని హితవు చెప్పారు.తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా, అమ్మఒడి, జగనన్న చేయూత,సున్నా వడ్డీ రుణాలు, అనేక పథకాలతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి హయంలో వున్న బడ్జెట్‌లో వున్నట్లు మా ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి మెజార్టీ ఓట్లు వచ్చినా రాజకీయాలకు అతీతంగా కోటి రూపాయలు అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. ముందుగా గ్రామ ఎంపిటిసి గుమ్మడి వెంకట సుబ్బయ్య, సొసైటీ డైరెక్టర్ ఉప్పలపాటి రామసుబ్బానాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. సైడు కాలువలు, సిమెంటు రోడ్డును ప్రారంభించారు. పది లక్షలు ఆర్థిక సాయంతో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో సమరత సేవా ఫౌండేషన్ సౌజన్యంతో ఎస్టీ కాలనీలోని సీతారామాలయ దేవాలయానికి మంత్రి శంఖుస్థాపన చేశారు. గడపగడపకు కార్యక్రమంలో మహిళలు హారతలు పట్టడం, దిష్టి తీయడం, మంత్రికి నీరాజనాలు పలికారు. ఆ గ్రామ వైసిపి నాయకులు ఉప్పలపాటి రమేష్‌నాయుడు, ఉప్పల పాటి నిరంజన్‌నాయుడు, ఉప్పలపాటి సతీష్ నాయుడు, శ్రీనివాసులనాయుడు, మండల వైసిపి నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్, వల్లూరు హర్షవర్ధన్‌రెడ్డి, వై.మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ చెముడుగుంట ఏడుకొండలు, సొసైటీ అధ్యక్షులు మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, చేడుమాల బుజ్జిరెడ్డి, ఎస్.కె.చాన్‌బాషా, కూరపాటి మోహన్, మరుపూరు మోహన్ నాయుడు, ఎంపిడివో జి.వెంకటేశ్వర్లు, డిఇ పి.సూర్య చంద్రశేఖర్, ట్రాన్స్‌కో ఎఇ రవికుమార్, హౌసింగ్ ఎఇ రవికుమార్, ఎపియం వనజాక్షి, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ గుంజి రమేష్, వైసిపి అధికార ప్రతినిధి దాసరి మహేంద్ర వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువు లోపు పరిష్కారం అందించండి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, గడువు లోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ హరిత సూచించారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన వేదికలో ఫిర్యాదుదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించి గడవు లోపు పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి విభాగం ఉన్నతాధికారి తమకు సంబంధించిన ఫైళ్లు పెండింగులో లేకుండా జాగ్రత్తలు వహించాలని, సూచించిన గడవు లోపు సమస్యలు పరిష్కారం కావాలని కమిషనర్ స్పష్టం చేశారు. డయల్ యువర్ కమిషనర్ ద్వారా 19 సమస్యలు, స్పందన వేదికలో 20 విజ్ఞప్తులను అందుకున్నామని, గడవు లోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు.

నగరపాలక సంస్థ పరిధిలోని సమస్యలను కార్పొరేషన్ దృష్టికి తెచ్చేందుకు వాట్సప్ నెంబరును త్వరలో అందుబాటులో తేనున్నామని కమిషనర్ తెలిపారు. స్పందన వేదికకు నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమయానికి హాజరు కావాలని కమిషనర్ ఆదేశించారు. స్పందన వేదికలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, సెక్రటరీ హేమావతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



**కొడవలూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెష్ కార్పోరేషన్ ప్రభుత్వ రేటైల్ అవుట్‌లేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కొడవలూరు మండలంలోని వైన్‌షాపు సూపర్వైజర్లు మరియు సెల్స్‌మెన్స్ జీతాలు పెంచినందుకు ' థ్యాంక్యూ టూ సిఎమ్ సార్' అనే కార్యక్రమాన్ని మండలంలోని , నార్త్‌రాజుపాలెం సెంటర్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం నందు సోమవారం ఉదయం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసినారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేస్తూ 'జై జగన్.... జై జై జగన్' అంటు హర్షద్వానాలతో వారి ఆనందాని వ్యక్తం చేస్తూ, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కో ఆర్డినేటర్ నెల్లూరు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైన్‌షాప్ సూపర్‌వైజర్స్‌కి రూ.4వేలు మరియు సేల్స్‌మెన్స్‌కి రూ.3,500లు చొప్పున జీతాలు పెంచడం ఎంతో సంతోషకంగా ఉందన్నారు. ఈ శుభతరుణంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేయడం మరియు జగన్మోహన్‌రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ శుభసమయంలో 2024 ఎన్నికలలో వై.యస్. జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జెడ్డా సాయికుమార్, క్రాంతి, దాసు, ఉదయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సెల్స్‌మెన్స్ రోహిత్, సురేష్, కిరణ్, నరేష్, వెంకటరావు, రాజేష్ పాల్గొన్నారు.

## కృష్ణపై దాడి చేసిన వారిని శిక్షించకపోతే మాదిగల సత్తా చూపిస్తాం



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి, దళిత నాయకుడు మాతంగి కృష్ణపై కొందరు కార్పొరేటర్లు చేసిన దాడికి నిరసిస్తూ మాదిగ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తిక్కన భవన్‌లో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబుని కలిసి జాతీయ ఎస్సీ కమిషన్ వద్ద నుంచి వచ్చిన ఉత్తర్వులను చూపుతూ నిందితులను వెంటనే శిక్షించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీమాంధ్ర ఎమ్మార్పీయస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య మాట్లాడుతూ మాతంగి కృష్ణ ఏ పార్టీలో ఉన్నా తమ జాతికి సంబంధించిన మాతంగి కృష్ణపై దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తామని పేర్కొన్నారు. మాతంగి కృష్ణపై జరిగిన దాడి మొత్తం మాదిగ కులంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, మాదిగలు ఎక్కువ శాతం ఉన్న రూరల్ నియోజకవర్గంలోని మాదిగలపై దాడి జరగడం బాధాకరమన్నారు. మాతంగి కృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకుడి కంటే ముందు సోషల్ వర్కర్ అని, ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుండి అండగా నిలబడే వ్యక్తి అని కొనియాడారు. కృష్ణపై దాడి జరిగి 40 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు నేరస్థులను శిక్షించకపోవడం బాధాకరమని విచారణ వ్యక్తపరిచారు. మాదిగలు కేవలం ఓట్లు వేయడానికి, జెండా పట్టుకుని తిరగడానికి పనికొస్తారని, నాయకులుగా మారి తప్పులను విమర్శించకూడదా అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో మాదిగలకు ప్రశ్నించే హక్కు, నాయకత్వం వహించే హక్కు లేదని జీవో విడుదల చేయాలని ఎద్దేవా చేశారు. మాదిగలకు జరిగిన అన్యాయాన్ని పల్లె పల్లెలకు తిరిగి వివరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలిండియా ఎస్సీ ఎస్టీ యునైటెడ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు వేగూరి విజయకుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సర్వసాధారణమని, విమర్శించడం అనే నెపంతో మాత్రం కృష్ణపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మాతంగి కృష్ణపై జరిగిన దాడి మారణాయుధాలతో జరిగిందని, దాడి చేస్తే కచ్చితంగా 307 సెక్షన్ పెట్టాలని మాతంగి కృష్ణపై దాడి చేసిన వైసీపీ నేతలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాతంగి కృష్ణ మాట్లాడుతూ అక్టోబరు 18వ తేదీన కొందరు కార్పొరేటర్లు తనపై దాడి చేశారని, చంపడానికి కూడా ప్రయత్నిస్తే ఇప్పటివరకు వారిపై 307 కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. నేషనల్ ఎస్సీ కమిషన్‌కు లేఖ రాశామని, నేషనల్ ఎస్సీ కమిషన్ స్పందించి 15 రోజుల్లో చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు, ఎస్పీలు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. తనపై దాడి చేసిన వారిని శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలందరూ ఒక అగ్నిగుండంలో మారి మాదిగల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. నాపై దాడి జరిగిందని తెలుసుకుని ఏకమైన మాదిగలు అందరికీ, ఎమ్మార్పీయస్ నాయకులు అందరికి, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డేగా రవి, రాఘవేంద్ర, వెంకటరావు, సురేష్‌బాబు, రఘు, చిన్న, ఎర్రయ్య, పెంచలయ్య, ఇజ్రాయిల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పాలాభిషేకం- జీతాల పెంపుతో ఎస్‌బిసిఎల్ సిబ్బంది హర్షం

**వింజమూరు, డిసెంబర్5ప్రభాతవార్త:** వింజమూరులోని బంగ్లాసెంటర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎపి ఎస్‌బిసిఎల్ సిబ్బంది పాలాభిషేకం చేశారు. బంగ్లాసెంటర్‌లోని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వద్ద ఎపి ఎస్‌బిసిఎల్ ఉద్యోగులు కలిగిరి, వింజమూరు, కొండాపురం, దుత్తలూరు మండలాలకు చెందిన సూపర్‌వైజర్లు, సేల్స్‌మెన్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.




అనంతరం సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావుతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు . ఈసందర్భంగా సూపర్‌వైజర్‌లు కె.మహేంద్రరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఎస్‌బిసిఎల్ సిబ్బందికి గతంలో 17,500రూపాయలు వేతనం ఉండగా నేడు 21,500రూపాయలకు, సేల్స్‌మెన్‌లకు 15వేల నుంచి 18వేల రూపాయలకు పెంచడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రా ష్ట్రంలోని నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలను పార్టీలకతీతంగా కల్పించి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి కులమతాలకు అతీతంగా, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నా రన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు బి.ప్రతాప్, సూరం రాజేష్, గోపాల్, మోహన్, నాగేశ్వరరావ్, వైకాపా నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, మద్దూరి బాలకృష్ణారెడ్డి, ఎం.రాయుడు, నాలుగుమండలాల సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపినేతల ఆత్మీయ సమావేశం



**ఇందుకూరు పేట డిసెంబర్ 5 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా పార్లమెంటరీ టిడిపి మైనార్టీ అధికార ప్రతినిది ఎస్‌కె ఇంతియాజ్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేటలోని తన నివాసం వద్ద టిడిపి నేతల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విచ్చేశారు. అనంతరం స్దానిక కార్యకర్తలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాలలోని నాయకులతోపాటు యువతను ప్రోత్స హించి కోవూరు నియోజకవర్గ అభివృద్దే ద్యేయంగా పనిచేస్తు రాష్ట్రంలో మరలా టిడిపి గెలిపించడమే తమ లక్ష్యమని అన్నారు. ఈకార్యక్రమంలో ఇందుకూరుపేట టిడిపి అద్యక్షులు రావెళ్ల వీరేంద్రచౌదరి, జిల్లా కార్యనిర్వాహక, కార్యదర్శి చెంచుకిషోర్‌బాబు, అధికార ప్రతినిధి కృష్ణ చైతన్య, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం



**కలిగిరి, డిశెంబర్05, ప్రభాతవార్త;** చెప్పిన వాగ్దానాలేకాక చెప్పనివికూడా నెరవేరుస్తూ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసుకున్న మసున్న ముఖ్యమంత్రి జగన్ చిత్ర పటానికి క్షీరాబిషేకం చేసి తమ అబిమానాన్ని చాటుకున్నారు. అబ్కారీ శిబ్బంది.ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేస్తున్న సేల్స్‌మెన్స్, సూపర్‌వైజర్లకూ జగన్ ప్రభుత్వం ప్రభుత్వం జీతాలు పెంచుతూ జిఓ జారీచేయడంపై మద్యంషాపుల్లో పనిచేసే శిబ్బంది ప్రభుత్వంపై తమకున్న చిత్తశుద్దిని చాటుకున్నారు. మద్యం షాపుల్లో పనిచేసే సేల్స్‌మాన్‌లకు గతంలో నెలజీతం రు.15వేల రూపాయలు ఉండగా ఇప్పుడు రు18500లకు పెంచడం జరిగింది. అదేవిదంగా సూఫర్‌వైజర్లకు గతంలోరు. 17500లుఉండగా ఇప్పుడు 21500లుగా పెంచడం జరిగింది.ఈ విషయం తెలియడంతో మద్యంషాపుల్లో శిబ్బంది తమ ఆనందాలను ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాబిషేరం చేసి మిటాయిలు పంచుకొని తమ ఆనందాలు వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూముఖ్యమంత్రికి ఎంతైనా రుణపడి ఉంటామన్నారు.తమకు ఇంతమంచి అవకాశం కల్పించిన సియంకి, ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డికి తమ కృతజఇతలు తెలియజేశారు.

## కలువాయిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



**కలువాయి డిసెంబర్ 5 ప్రభాతవార్త:** మండలంలోని మాదన్న గారిపల్లి ,కలువాయలోని బెస్తపాళెం నందు వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆద్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సోమవారం పార్టీ కార్యకర్తలతో నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగుతు కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతు అనేక సమస్యలపై చర్చించారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత విపత్కర మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆయన విమర్శించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటు నినాదాలు చేస్తు పలువుర్ని పలకరించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు, నియోజకవర్గ నాయకులు, గడ్డం కిషోర్‌రెడ్డి, తెలుగుయువత అద్యక్షులు చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి, టౌన్ అద్యక్షులు చిల్లకూరు ప్రసాద్, అనుభంద కమీటి సభ్యులు ,క్లస్టర ఇన్‌చార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, పలు గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7 న జరిగే చలో పుంగనూరు జయప్రదం చేయండి



**కలువాయి డిసెంబర్ 5 ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో జరిగే చలో బిసి సభను ప్రతి ఒక్కరు పాల్గోని జయప్రదం చేయాలని బిసి సంఘం జిల్లా యువనాయకులు హరినాద్‌యాదవ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పుంగనూరులో పారిశ్రామిక వేత్త శ్రీరామచంద్రయ్యయాదవ్ ఇంటి పై జరిగిన దాడిని ఖండిస్తు సోమవారం జిల్లా యాదవ్ సంఘం నాయకులు ఓట్టూరు సంపత్‌రాజు యాదవ్‌తోకలిసి హరినాద్‌యాదవ్ రామచంద్రయ్యయాదవ్‌ను పరామర్శించి సంఘీభావం తెలిపారు. జిల్లాలోని అని ్న సంఘాల బిసి నాయకులు జరిగిన దాడిన ఖండిస్తు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అదే విధంగా దాడికి పాలుపడ్డవారిని ప్రభుత్వం చర్యతీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## బస్సుల్లో దొంగతనాలకు పాల్పడే నిందితులు అరెస్టు



**ఉలవపాడు, డిసెంబరు 5,ప్రభాతవార్త :** చెడు వ్యసనాలకు బానిసై అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని రాత్రి వేళ్ళల్లో బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల వద్ద నుంచి డబ్బులను, నగలను దొంగిలించిన నిందితులను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన కేసు వివరాలను కందుకూరు డీఎస్పీ విలేకర్ల సమావేశం నిర్వహించి వెల్లడించారు. నిందితులు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన ఇనాం కురోషి, బాబు, ఇమ్రాన్ ఖాన్‌లు అనే ముగ్గురు నిందితులు పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. వీరు ఉత్తరప్రదేశ్ నుంచి బయలుదేరి గుంటూరుకు చేరుకొని గుంటూరు బస్టాండ్‌కు దగ్గర్లో ఒక రూమ్ రెంట్‌కి తీసుకున్నారు. వీరు పగలు రూమ్‌లో ఉంటూ రాత్రి పూట గుంటూరు బస్టాండ్‌లో ఇంద్ర, సూపర్ లగ్జరీ వంటి బస్సులు ఎక్కి బస్సులో ప్రయాణికులు వలే ప్రయాణం చేస్తూ నిద్రపోతున్న ప్రయాణికుల దగ్గర బ్యాగులు దొంగిలించుటకు ప్రయత్నిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఆగష్టున వీరు ముగ్గురు రాత్రి సుమారు 10గంటలకు గుంటూరు నుంచి ఒంగోలుకు వచ్చారు. ఒంగోలు బస్టాండ్‌లో రాత్రి సుమారు 12గంటల సమయంలో తిరుపతి వెళ్ళు ఇంద్ర బస్సు ఎక్కి ఆ బస్సులో ఫిర్యాది నెల్లూరుకు చెందిన మంచ ఆనంద్‌బాబు వృత్తి రీత్యా బంగారు నగల వ్యాపారం చేస్తుంటాడు. ఘటన జరిగిన రోజు ఫిర్యాది(ఆనంద్‌బాబు) చిలకలూరిపేటలో నగలు అమ్మగా వచ్చిన నగదు తీసుకొని బస్సులో నెల్లూరు వెళ్తూ మార్గమధ్యలో నిద్రలో ఉండగా అతని కాళ్ళ దగ్గర ఉన్న బాగు, అందులోని రూ.9,88,000ల డబ్బులు, కొన్ని బంగారు వస్తువులను ముద్దాయిలు దొంగిలించి వెంటనే ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామం వద్ద బస్సు దిగి వారి స్వస్థలమైన గజియాబాదుకు పారిపోయారు. ఆ తరువాత పిర్యాది నెల్లూరు వెళ్ళి నిద్రలేచే సరికి నగదు ఉన్న బ్యాగ్ దొంగిలించబడినట్లు గుర్తించి ఉలవపాడు పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అతని ఫిర్యాదు మేరకు ఉలవపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై నెల్లూరు ఎస్పీ సీహెచ్ విజయరావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ హిమవతి పర్యవేక్షణలో కందుకూరు డీఎస్పీ కండే శ్రీనివాసులు నేతృత్వంలో కందుకూరు సీఐ జి.వెంకటరావు కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఎస్సై టి.త్యాగరాజు, సిబ్బంది ఖాదర్‌భాష, ఇలియాజ్‌ల సహాయంతో సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు జరిపి నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.4,81,000ను స్వాధీనం చేసుకున్నారు. కేసును చేధించడంలో ప్రతిభ కనపరిచిన కందుకూరు సీఐ వెంకటరావు, ఎస్సై టి.త్యాగరాజు, సిబ్బందిని ఎస్పీ, డీఎస్పీలు అభినందించారు.

## రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే టిడిపి పాలన రావాలి




**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని టిడిపి నేతలు తెలిపారు. కావలి పట్టణ 16వ వార్డులో క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు సోమవారం రాత్రి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అన్న కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయన్నారు. గ్యాస్, కరెంట్ బిల్లులు, ఇంటి పన్నులు బాగా పెంచారన్నారు.ఈ ప్రభుత్వంలో ప్రజలు పడరాని కష్టాలు పడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రజలు సిద్దంగా వున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో దందాలు, దాడులు, అక్రమ లేఅవుట్లు, అక్రమ గ్రావెల్ వ్యాపారం జోరుగా సాగుతున్నాయన్నారు. అందుచేత ప్రజలు ఏ మాత్రం ఆలోచించకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కుందుర్తి కిరణ్‌కుమార్, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రఫీ అహ్మద్, నియోజకవర్గం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు షేక్ మస్తాన్‌బీ, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**వింజమూరు, డిసెంబర్5ప్రభాతవార్త:** ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల ఉపాధ్యాయుల ఆశీస్సులతో ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని ఉపాధ్యాయ ఉద్యమ సంఘాల ఉమ్మడి అభ్యర్థి ఎల్.సి.రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వింజమూరు మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థి ఎల్.సి.రమణారెడ్డి మండలంలోని అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులను స్వయంగా కలిసి తనకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలన ప్రభుత్వ విద్యారంగం నానాటికి కొడిగడుతుందని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ , గెస్ట్ ఫాకల్టీ పేరుతో రెగ్యులర్ నియామకాలను ప్రభుత్వం చేపట్టడం లేదన్నారు. దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న హక్కులను , సౌలభ్యాలను ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. పాత పెన్షన్ విధానం రద్దయిందని , కరువు భత్యం బకాయిల కోసం, చివరికి జీతాల కోసం కూడా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తాను గత 25సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలోనే స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేసి మరో 9సంవత్సరాలు సర్వీసు ఉండగానే ఉద్యోగవిరమణ చేసి శాసనమండలికి ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్నా నన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తాను గెలుపొందితే శాసనమండలిని వేదికగా చేసుకొని కృషి చేస్తానన్నారు. శాసనసమండలి వెలుపల జరిగే ఉద్యమాలకు మద్దతిస్తానన్నారు. ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరణకు, పాఠశాల విలీన ప్రక్రియను రద్దు చేసేందుకు పోరాడతానన్నారు. 12వ పిఆర్‌సి కమీషన్ కొరకు, మెరుగైన పిఆర్‌సి కొరకు 11వ పిఆర్‌సిలో జరిగిన అన్యాయాన్ని సవరించేందుకు , ఇంటి అద్దె అలవెన్సులు , అడిషనల్ క్యాంటం పెన్షన్‌ను , పూర్వస్థాయిని పెంచేందుకు , ఉమ్మడి సర్వీసు రూల్స్‌ను సాధించేందుకు , జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతుల కొరకు ఇలా అనేక సమస్యలపై తాను పోరాడతానన్నారు. అవసరమైతే నిరాహారదీక్ష చేసి అయినా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తొలి ప్రాధాన్యతా ఓటును తనకు వేసి గెలిపించాలన్నారు. తనకు మద్ధతిస్తున్న ఎపిటిఎఫ్ ,బిటిఎ, ఆయుపిపి పిడి అసోసియేషన్, టిఎన్ఎస్, పిఆర్‌టియు, ఎపిటియు, ఎస్‌డబ్ల్యుఆర్ టిఎ, బిసిటియు, కెజిబివిఇఎ , ఎంఇఎఫ్ , ఎన్‌టిఎ, బిఎస్‌టిఎఫ్ , ఎంటిఎ, హెచ్‌టిఎ, ఆర్‌ఇఎ , అపస్ , టిడబ్ల్యుఎ, ఎపిపిఇసిఎంఎ సంఘాల వారికి తాను ఎన్నడూ రుణపడి ఉంటానన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రవేటు స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర , జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జక్కం శ్రీనివాసులురెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, నేతాజీస్కూల్స్ కరస్పాండెంట్ కె.వి.రత్నం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వికలాంగుల విద్యార్థులకు ప్రత్యేక వైద్యశిబిరం

**ఆత్మకూరు, డిసెంబర్5ప్రభాతవార్త:** ఆత్మకూరు, అనంతసాగరం, మర్రిపాడు, అనుమసముద్రంపేట, సంగం, బుచ్చిరెడ్డిపాళెం మండలాల్లోని పాఠశాలలకు హాజరయ్యే ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో మంగళవారం ఉదయం 10గంటలకు వైకల్య నిర్ధారిత వైద్యశిబిరం నిర్వహిస్తారని ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారి నజీర్‌బాషా తెలిపారు. ఈ శిబిరంలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు వైద్యపరిక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అవసరమైన ఉపకరణాలను ఉచితంగా అందిస్తారని, వైకల్య నిర్ధారణ చేసేందుకు ఈ శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కావున అన్ని ప్రభుత్వ , ప్రవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లో ప్రనత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులతోపాటు వారి తల్లిని కానీ, తండ్రిని కానీ, గార్డియన్‌ను కానీ హాజరుకావాలన్నారు. హాజరయ్యే విద్యార్థులకు వారితోపాటు హాజరయ్యే వారికి ఉచిత భోజన వసతి కల్పించబడుతుందన్నారు. హాజరయ్యే విద్యార్థి ఆధార్‌కార్డ్ జెరాక్స్, రేషన్‌కార్డ్ జెరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు2, సదరం సర్టిఫికేట్ జెరాక్స్‌ను ఖచ్చితంగా తీసుకురావాలని వారు కోరారు.

## దివ్యాంగుల కేంద్రములో నేత్ర వైద్య శిబరం

**వెంకటాచలం డిసెంబర్ 5 ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సతాలో భాగంగా మండల పరిదిలోని సరస్వతి నగర్ వద్ద ఉన్న దివ్యాంగుల కేంద్రములో సోమవారం ఎల్,వి ప్రసాదన కంటి వైద్యశాల ఆద్వర్యంలో దివ్యాంగులకు, ప్రజలకు ఉచితంగా కంటి వైద్య శిబరం నిర్వహించారు. ఈ శిబరాన్ని సిఆర్‌సి సంస్ద డైరక్టర్ రాజ్ మణిపాల్ ప్రారంభించారు. కంటి చూపు సరిగా



లేని వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. అసరమైన వారికి హైదరబాద్, విజయవాడ, నందు ఉన్న బ్రాంచీల్లో ఉచితంగా కంటి ఆపరేషన్ చేస్తారన్నారు. దివ్యాంగుల్లో ఉన్న కలళను వెలికితీసి వారికి శిక్షణ ఇవ్వడంతోమరింత ముందుకు రాణించగలరణి తెలిపారు. ఈకార్యక్రములో డైరక్టర్ మారుతీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదు

**వెంకటాచలం డిసెంబరన 5 ప్రభాతవార్త:** మాజీ మంత్రి సోమిరెడ్డిని విమర్శించే స్దాయి నీకు లేదని టిడిపి జిల్లా ఉపాద్యాక్షలు, మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయడు ఆరోపించారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కుటుంబం భూ స్వామి కుటుంబమని, రాజకీయాలోకి వచ్చిఆస్తులు అమ్ముకోని మా నాయకుడు రాజకీయ చేశారన్నారు. హైవే ప్రక్కన ఉన్న కోట్ల విలువ చేసే భూములను వైసిపి నాయకులు



రికార్డులో పేర్లు నమోదు చేయించారని వాటిపై విచారణ సిద్దం అన్నారు. సీతమ్మచలేంద్ర మాటున బీనామీ ఎర్లుతో భూములను అక్రమించడంపై పోరాటం తప్పదన్నారు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి, అనం రామనారయణరెడ్డి ఎమ్మేల్యేగా ఉన్నప్పుడు ఆభూము జోలీకి ఎవ్వరు పోలేదని వైసిపి ఆదికారంలోకి వచ్చిన తరువాత భూములు మాయమవుతున్నాయన్నారు. ఇకనైనా అసత్యఆరోపణ మానుకోవాలని హితవు పలికారు.

## సిఎం చిప్రటానికి పాలాభిషేకం

**కోవూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తు న్న సూపర్‌వైజర్లుకు ,సేల్స్ మెన్‌లకు ముఖ్య మంత్రి జగన్‌మో హన్‌రెడ్డి జీతాలు పెంచిన సందర్భాన్ని పుం స్కరించుకొని సోమ వారం స్దానిక తహసిల్దారు కార్యాల య ప్రాంగణంలో సూపర్‌వైజర్ యూనియన్ ఆద్వర్యంలో



ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయనకు ప్రత్యేక దన్యవాదులు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని అన్ని మద్యం దుకాణాలు సూపర్‌వైజర్లు, సెల్స్ మెన్లు పాల్గొన్నారు.

## బిసిలకు అన్యాయం జరుగుతోంది



**బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త** వైసిపి హయాంలో బిసిలకు తీవ్ర స్థాయిలో అన్యాయం జరిగిందని టిడిపి నాయకులు జిల్లా వ్యవసాయ సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా ,తాళ్ల నరసింహస్వామి ఆరోపించారు.తహసిల్దారు వారి కార్యాలయం వద్ద వారు ఆందోళన నిర్వహించారు.బిసిలకు గత మూడున్నార సంవత్సరాల నుండి తీవ్రఅన్యాయం జరిగిందని అన్నారు. చేతివృత్తులు,కుల వృత్తులు చేసుకొని బ్రతికే వారి పరిస్థితి మరింత దయనీయంగా మారిందని అన్నారు. స్దానిక సంస్దలలో రిజర్వేషన్లు వరకుప్రతి అంశంలో నిరాదరణకు గురౌతున్నారని వారు ఆరోపించారు.శాసనసభలో స్దానిక సంస్దల ఎన్నికల్లలో రద్దు చేసిన 10 శాతం రిజర్వేషన్లు పునరుద్ధించాలని శాసన సభలో తీరా్మనం చేయాలని వారు డిమాండ్ చేశారు. షరత్తులు లేకుండా విదేశి విద్యావిధానాన్ని కొనసాగించాలని అన్నారు.జీవో నెంబర్ 217 ను రద్దు చేయాలని అన్నారు. మద్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు అందించే రాయితీలను పునరుద్ధించాలని బిసి స్టడి సర్కిళ్లకు పూర్వ వైభవం కల్పించాలని కోరారు.ఈ సందర్బంగా తహసిల్దారుకి వినతి పత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కావలి వెంకటేశ్వర్లు,వింజం రామానాయుడు,దుగ్గ శెట్టి హరినాద్‌నెల్లూరు దయాకర్‌రెడ్డి,వల్లూరు శ్రీనివాసులు,దశరద్ కుమార్,తదితరులు పాల్గోన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేవరేజేష్ కార్పొరేషన్ ఉద్యోగులు తహసిల్దారు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమకు జీతాలు పెంచారని ఇది తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందుకు వారు జగన్‌మోహన్‌రెడ్డికి,ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అలాగా తమకు ఉదో ్యగ భద్రత కూడా కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పృద్వీ, వెంకటకిషోర్, వెంకట సురేష్, కిషోర్‌కుమార్, లోకేష్,దినేష్, దయాకర్,అంకయ్య, శ్రీహరి, ప్రశాంత్ తదితరులు పాల్గోన్నారు.

## పుంగనూరు ఘటనపై తీవ్రంగా ఖండించిన బిసి సంక్షేమ సంఘం

**నెల్లూరు టౌన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పుంగనూరులో ఆదివారం జరిగిన బోడె రామచంద్ర ఇంటిపై జరిగిన దాడిని బీసీ సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరిరావు సోమవవారం నాడు ఒక ప్రకటనలో యువ స్థాయిలో ఖండించారు. ప్రభుత్వం ఈ దాడికి పాల్పడిన వారిని గుర్తించి భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వెనుకబడిన తరగతుల వర్గాల్లో ఎదిగే వారిని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఈ ప్రభుత్వ హయాంలో ఎంద ్రో బీసీలపై దాడులు జరిగాయని ఇకనైనా ఇలాంటి చర్యలను మాను కోవాలని లేకపోతే ఈ ప్రభుత్వానికి ఎన్నికలలో చూపిస్తామని ఆయన హెచ్చరించారు. యువత రాజకీ యాల్ని రాజకీయంగా చూడాలని రాజకీయంగా ఇంటి వద్దకు తీసుకురాకూడదని బిసి ఎదుగుదల చూడలేక అగ్రవర్ణాలు చేస్తున్నటువంటి కుట్రను తీవ్రంగా ఖండించారు.

## తమ పొలాన్ని అన్యాక్రాంతానికి యత్నిస్తున్నారు.. కాపాడండి...



**నెల్లూరు టౌన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** తమకున్న ఏకైక జీవనాధారమైన వ్యవసాయ ఆధారిత పొలాన్ని అన్యాక్రాంతం చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా, అల్లూరు మండలం, గోగులపల్లి గ్రామానికి చెందిన ఆట రాం బాబు, పుచ్చలపల్లి ఆదెయ్య పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమ వారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ అల్లూరు మండలం పడమర గోగులపల్లి గ్రామంలో సర్వే నెంబరు 494లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రభుత్వం డికెటి పట్టాలు సుమారు 50 మందికి మంజూరు చేసిందన్నారు. పుచ్చలపల్లి, లక్ష్మయ్య, ఆట వెంకయ్య, కుటుంబసభ్యులు సుమారు 10 ఎకరాల పొలాన్ని సాగు చేసుకుని జీవిస్తున్నామని చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన పోలయ్య కుటుంబీకులు, ఆట మధు ఓ కళాశాల ప్రిన్సిపాల్‌తో కలిసి పోలేరమ్మగుడి నిర్మాణం ఖర్చుల పేరుతో తమ 10 ఎకరాల పొలంలోని వరి పైరును వరి కోత మిషన్‌తో దౌర్జన్యంగా కోసుకుని సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై స్థానిక మండల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ పొలము తాలూకా హద్దులు డాక్యుమెంట్స్ చూపించాలంటూ విషయాన్ని దాటవేశారని తెలిపారు. ఇదే విషయమై 2018లో కోవూరు సివిల్ కోర్టు నందు ఫిర్యాదు చేసుకోగా అల్లూరు మండల తహసీల్దారుకు మండల ఎస్ఐలను విచారించిన పిదప మీ పొలం మీరే చేసుకోండి అని కోర్టు వారు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇదిలా ఉండగా హైకోర్టుకు సమర్పించిన నివేదికలను ఆనాటి తహసీల్దారు జేజే రావు 2001లో ఆరోపిస్తున్న పొలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆర్డీవోకు నివేదిక సమర్పించారని చెప్పారు. 30 సంవత్సరాలుగా మా కుటుంబీకుల ఆధీనంలో ఉన్న పొలానికి అవే హద్దులు అవే డాక్యుమెంట్స్ ఉన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చామన్నారు. సర్వే నెంబరు 494లో ఉన్న ప్రభుత్వ భూమిని ఇద్దరు రైతులు ఒక్కొక్కరు 60 ఎకరాలు రొయ్యల చెరువులు వరి పైరు సాగు చేసుకుంటున్నప్పటికీ తాము సాగు చేసుకుంటున్న 10 ఎకరాలను కూడా అన్యాక్రాంతం చేయాలని దురుద్ధేశంతో భూ ఆక్రమణదారులు పోలేరమ్మ గుడి నిర్మాణం పేరుతో దౌర్జన్యం చేస్తున్నారని ఈ విషయమై అధికారులు స్పందించి విచారించి తమ రెండు కుటుంబాలకు న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## శ్రీ సాయి విజేత డిగ్రీ కళాశాలలో ఓటు నమోదు కార్యక్రమం



**జలదంకి, డిసెంబరు 5 ప్రభాతవార్త** ఓటు అనేది మన జన్మహక్కు అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని శ్రీ సాయి విజేత డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బత్తిన అయ్యలరెడ్డి తెలిపారు. జలదంకిలోని శ్రీ సాయి విజేత డిగ్రీ కళాశాలలో సోమవారం జలదంకి తహశీల్దార్ పద్మ అధ్యక్షతన ఓటు నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బత్తిన అయ్యలరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్హత కల్గిన విద్యార్థులందరూ ఓటును తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో గుర్తింపు నిచ్చే ఓటరు కార్డు ప్రాముఖ్యతను తెలియజేశారు. దేశాన్ని ఎవరు పరిపాలించాలన్నా నిర్ణయించేది ఓటు అని అందువల్ల ప్రతి ఒక్కరు ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. తహశీల్దార్ పద్మ ఓటును ఏ విధంగా నమోదు చేసుకోవాలో తెలియజేశారు. డిప్యూటీ తహశీల్దార్ భరత్ మొబైల్ యాప్ ద్వారా డెమో ఇచ్చారు. కళాశాల కరస్పాండెంట్ బత్తిన అయ్యలరెడ్డి అభ్యర్దన మేరకు తహశీల్దార్ పద్మ తహశీల్దార్ కార్యాలయం నుండి ఫామ్‌-6ను తెప్పించి విద్యార్థుల చేత ఓటును నమోదు చేయించారు. ఈ సందర్బంగా అయ్యలరెడ్డికి తహశీల్దార్ పద్మ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కావలి పట్టణ ప్రజల సమస్యల్ని పరిష్కరించాలి !




**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ప్రజల సమస్యల్ని పరిష్కరించడంలో అధికారులు, పాలకులు ఘోరంగా వైఫల్యం చెందారని సిపియం పార్టీ నేతలు దుయ్యబట్టారు. కావలి పట్టణంలో భూగర్భ డ్రైనేజి ఏర్పాటుతో పాటు దెబ్బతిన్న రోడ్లు, కాలువలు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం సిపియం పార్టీ ఆధ్వర్యంలో కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన ధర్నా నిర్వహించారు. కావలి ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, కమిటీ సభ్యులు ఎస్.వెంకయ్య, జి.మధుసూదన్‌రావు, యర్రంశెట్టి కృష్ణమోహన్, పి.పెంచల నరసింహం, నాయకులు కె.జాన్, జె.కృష్ణయ్య, ఎస్.కె.మస్తాన్, డివైఎఫ్ఐ నాయకులు పి.కోటేశ్వరరావు, కె.చెన్నయ్య, కె.ప్రభాకర్, ప్రవీణ్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణంలో దాదాపు నాలుగు సంవత్సరాల నుండి రోడ్లు, కాలువులు పగిలిపోయాయన్నారు. కాలువల్లోని మురికి నీరు ఇళ్ల మధ్యలోకి వస్తున్నాయన్నారు. రోడ్లు, కాలువలు పూర్తి స్థాయిలో దెబ్బతిన్నా ప్రజాప్రతినిధులు, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికలప్పుడు ప్రజాప్రతినిధులు పట్టణంలో భూగర్భ డ్రైనేజి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. గెలిచిన తర్వాత ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. వర్షాలు పడినప్పుడు ట్రంకురోడ్డు వీధులలో వర్షపు నీరు పరవళ్లు తొక్కుతాయన్నారు. వర్షపు నీరు, మురికి నీరు కలిసిపోవడంతో ప్రజలు రాకపోకలు సాగించలేకపోతున్నారన్నారు. ఉదయగిరి బ్రిడ్జిపై రోడ్డు దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ఇనుప సవ్వలు బయటకు వచ్చాయన్నారు. అయినా పట్టించుకున్న పాపానపోలేదన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో ఒక్కో సచివాలయ పరిధిలో 20 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నారన్నారు. ఈ నిధులు ఎక్కడ ఉపయోగిస్తున్నారో చెప్పాలన్నారు. ఇప్పటికైనా దెబ్బతిన్న రోడ్లు, కాలువలు మరమ్మతులు చేపట్టి ప్రజా సమస్యల్ని పరిష్కరించకపోతే ప్రజా పోరాటాలు ద్వారా అధికారులకు, ప్రజాప్రతినిధులకు ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరికలు చేశారు.

## బూటకపు యాప్‌ల మోసగాళ్ళపై చర్యలు చేపట్టాలి



**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త** బూటకపు యాప్‌లతో రుణాల పేరిట బడుగు వర్గాలను మోసం చేస్తున్న మోసగాళ్ళపై వెంటనే చర్యలు చేపట్టాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శీనానాయక్‌కు దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు మల్లి మాట్లాడారు. గ్రామాల్లో వున్న పొదుపు గ్రూపుల దగ్గర ఫోన్ నెంబర్లు తీసుకొని ఆ నెంబర్లతో అకౌంట్‌లో వున్న డబ్బులు మాయం చేస్తున్నారన్నారు. వివిధ నాయకుల పేర్లు చెబుతూ తూర్పుగోదావరి,పశ్చిమగోదావరిల నుంచి కొన్ని వేల మంది వారాంతపు రుణాలు ఇచ్చి పది రూపాయలు వడ్డీలు వసూలు చేసుకుంటున్నారన్నారు. అలాగే యాప్‌ల ద్వారా రుణాలు ఇచ్చి ఏడెనిమిది రూపాయల వడ్డీ వసూలు చేస్తున్నారన్నారు. చెల్లింపులు ఆలస్యమైతే ఫోన్‌లోనే రకరకాలుగా వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. పేద వర్గాల వారిపై జరుగుతున్న ఈ రుణ దోపిడీని అరికట్టాలని ఆయన కోరారు. జరుగుమల్లి విజయరత్నం, యం.మోహన్‌రావు, నారుబోయిన లక్ష్మి, కె.బ్రహ్మయ్య, జయరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాబితా నుండి చుక్కల భూములను తొలగించాలి



**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 2008/2 సర్వే నెంబరులోని జాబితాలో చుక్కల భూములను తొలగించాలని చుక్కల భూముల బాధితుల పోరాట కమిటీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఈ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహశీల్దార్, ఆర్డీవోలకు స్పందన కార్యక్రమంలో అర్జీలు ఇచ్చారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో ఈ కమిటీ కన్వీనర్లు రావి కోటిరెడ్డి, చాకలకొండ శారద, కోకన్వీనర్లు శ్రీనివాసులు, సుధాకర్, కృష్ణారెడ్డిలు మాట్లాడారు. తమ ఇళ్ళను, స్థలాలను చుక్కల భూముల జాబితా నుండి వెంటనే తొలగించకపోతే ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. తమ డిమాండ్ నెరవేరే దాకా దశల వారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరికలు చేశారు. చుక్కల భూముల నుంచి పడుతున్న కష్టాల్ని, నష్టాల్ని వివరించారు. తాము అప్పొసప్పో చేసి ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేశామన్నారు. మా ఆస్తులను తీసుకెళ్లి చుక్కల భూముల జాబితాలో చేర్చడంతో తమ అవసరాలకు ఆస్తులు పనికి రావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధితో చుక్కల భూముల జాబితా నుండి తమ ఆస్తుల్ని తొలగించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగస్తులు కోటేశ్వరమ్మ, చలపతిరావు, వర్మ, బాధితులు సమ్మన వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీల అణచివేతే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** రాష్ట్ర జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల (బీసీ)లను ప్రభుత్వం గత మూడున్నరేళ్లుగా అణచివేయడమే లక్ష్యంగా పని చేయడాన్ని నిరసిస్తూ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ బీసీ నేతలు ఇదేం ఖర్మ - మన బీసీలకి పేరుతో రూరల్ తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీసీల ద్రోహి జగన్మోహన్‌రెడ్డి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. నిరసన తెలిపిన అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లవమెంటు టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పాలన బీసీల అణచివేత లక్ష్యంగా సాగుతుందని, దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు తప్ప బీసీలకు ఒరిగిందేమీ లేదని ఎద్దేవా చేశారు. టిడిపి హయాంలో బీసీ కార్పొరేషన్ల ద్వారా దాదాపు 3.75 లక్షల మందికి లక్ష రూపాయల సబ్సిడీతో రెండు లక్షల వ్యక్తిగత రుణాలు, ఫెడరేషన్ల ద్వారా 70 వేల మందికి 10 లక్షల చొప్పున గ్రూపు రుణాలు ఇచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి తన అనుయాయులను కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లుగా నియమించడం తప్ప కార్పొరేషన్ల ద్వారా ఒక్కరికి కూడా పైసా ప్రయోజనం కల్పించిన దాఖలాలు లేవని మండి పడ్డారు. మూడున్నరేళ్ల పాలనలో 34 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించారని, సంస్థలో 10 శాతం రిజర్వేషన్లను కోత కోసి 16800 పదవులను బీసీలకు దూరం చేశారని వివరించారు. బీసీల అసైన్డ్ భూములు 8వేల ఎకరాలు బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని, ఆదరణ పథకాన్ని రద్దు చేసి పరికరాలు తుప్పు పట్టించారని, అలాగే లబ్ధిదారుల 10 శాతం సొమ్మును స్వాహా చేశారని ఆరోపించారు. టిడిపి హయాంలో 1187 బీసీ కమ్యూనిటీ హాళ్లకు 165 కోట్లు, 12 బీసీ భవనాల కోసం 56.47 కోట్లు మంజూరు చేశామని, టిడిపి హయాంలో బీసీ భవన్‌లు నిర్మిస్తే నేడు వాటిని రద్దు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య, ఉప్పు భాస్కర్, హరిప్రసాద్, రేవతి, బమ్మిడి మణికంఠ, అంబటి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో బిసిలకు తీరని అన్యాయం



**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త** వైసిపి జగన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో బిసిలకు తీరని అన్యాయం జరుగుతోందని తెలుగుదేశం పార్టీ బిసి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. టిడిపి కావలి నియోజవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు సోమవారం టిడిపి నేతలు ర్యాలీగా తరలివెళ్లి తహశీల్దార్ మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ కార్యాలయ వద్ద మీడియా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి పట్టణ బిసి సెల్ అధ్యక్షులు గుండ్లపల్లి శివాజీ, వాణిజ్య విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి తటవర్తి వాసు, నాయకులు కావేటి చినకోటయ్య, పల్లపు కుమార్, చవల రామకృష్ణ, కొండా వెంకట్రావు, పసుపులేటి చంద్రశేఖర్, ఇగుటూరి మాల్యాద్రి, నేలపాటి మాల్యాద్రి, చెన్నంశెట్టి పెంచలయ్య, రఫీ, నారాయణ,వేణు తదితరులు పాల్గొని మాటాడారు. రాష్ట్ర జనాభాలో 52 శాతానికి పైగా వున్న వెనుకబడిన తరగతుల (బిసి)ను జగన్‌రెడ్డి ప్రభుత్వం గత మూడున్నరేళ్లుగా అణిచివేస్తుందన్నారు.జగన్ మొండి ప్రభుత్వంలో బిసిలపై దాడులు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయన్నారు. బిసిల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. తెలుగుదేశ ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు వలలు, పడవలు, ఐస్ బాక్సులు, మోటార్‌సైకిళ్లు తదితర వాటిని 90 శాతం సబ్సిడీతో అందించడం జరిగిందన్నారు. అయితే వైసిపి ప్రభుత్వంలో ఒక్కరికి కూడా సబ్సిడీ పరికరాలు అందలేదన్నారు. నిర్మించిన భవనాలను రద్దు చేయడం తప్ప ఈ ప్రభుత్వంలో జరిగిందేమి లేదని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో బిసిలు అందరూ ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెప్పాలని హెచ్చరికలు చేశారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**వరికుంటపాడు, డిశంబర్5, ప్రభాతవార్త:** సచివాలయ సిబ్బంది విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు.సోమవారం మండలపరిధిలోని వేంపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీచేసి పలు రికార్డులను పరిశీలించారు.సచివాలయంలో వెటర్నరి అసిస్టెంట్ రాకకోసం ఒక పాడిరైతు ఎదురుచూస్తుండగ గుర్తించిన ఎం.పి.డి.ఒ ఆరైతును ప్రశ్నించగ ఆరైతు తనజీ వాలకు వైద్యసేవలు అందడంలేదని వారంరోజులనుంచి వెటర్నరి అసిస్టెంటుకోసం తిరుగుతున్నానని తెలి పాడు.ఆగ్రహించిన ఎం.పి.డి.ఒ వెటర్నరి అసిస్టెంటుకు ఫోనుద్వారా పాడిరైతు సమస్యను వెంటనే తీర్చాలని ఆదేశించారు.పరిష్కరించకపోతే కఠినచర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.అనంతరం సచివాలయ పరి ధిలోని చెత్తనుంచి సంపద తయారీకేంద్రాన్ని పరిశీలించి వానపాముల పెంపకం సేంద్రీయ ఎరువుల తయారీ విధానాన్ని తనిఖీచేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,వి.ఆర్.ఒమురళి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చా లక్ష్మయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన వై.సి.పి నేతలు



**వరికుంటపాడు, డిశంబర్5, ప్రభాతవార్త:** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పచ్చా.లక్ష్మయ్య 15రోజులక్రితం మృతిచెందగ ఆయనకుటుంబసభ్యులను సోమవారం వై.సి.పి నేతలు కలసి తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తంచేశారు.ఉదయగిరి మాజి ఎ.ఎం.సి చైర్మన్ షేక్ అలిఅహమద్,మాజి మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజాసేవకోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి పచ్చా లక్ష్మయ్య అని కొనియాడారు.జి.కొండారెడ్డిపల్లి సర్పంచ్ కుమ్మిత ప్రతాప్‌రెడ్డి,వై.సి.పినేతలు దాసరి.ఎర్రా ఓబయ్య ,బొల్లా.మురళి,గుర్రం.వెంకటేశ్వర్లు,ప్రభాకర్‌రెడ్డి,కుందూరు.కొండయ్య,వెంకటరత్నం,ఆవులయ్య,తదితర నేతలు పాల్గొన్నారు.

## ఋణాల రికవరీపై దృష్టి సారించండి



**వరికుంటపాడు, డిశంబర్5, ప్రభాతవార్త:** వై.ఎస్.ఆర్ క్రాంతిపదం ద్వారా అందించిన వివిధ రకాల ఋణాలకు సంబందించి రికవరీపై సిబ్బంది దృష్టి సారించాలని ఎ.పి.ఎం వైనారుతు అన్నారు.సోమవారం స్తానిక శ్రీశక్తిభవన్‌లో టి.సిలు,వి.ఒ.ఎలతో సమీక్షాసమావేశాన్ని నిర్వహించారు.ఈసమావేశంలో ఆమె మాట్లాడుతూ స్త్రీనిధి వున్నతి సి.ఐ.ఎఫ్ ఋణాల రికవరి నూరు శాతం సాదించాలని అలాగె ప్రతినెల గ్రామ సంఘాలలో సమావేశాలు ఏర్పాటుచేసి పొదుపు చెల్లింపులు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు.ఈనెల 10వతేదిలోపు వై.ఎస్.ఆర్ ఆసర రెండవవిడత లబ్దిదారుల బయోమెట్రిక్‌ను పూర్తిచేయాలని సూచిం చారు. సి.సిలు రవి,జానకి,ప్రభావతి,ప్రమీల,వెంకటరమణమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## సియం చిత్రపటానికి పాలాభిషేకం



**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త** ప్రభుత్వ మద్యందుకాణాలలో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచిందని, అం దువల్ల థాంక్యూ సియం సార్ అంటూ సోమ వారం సియం చిత్రపటానికి పాలాభిషేకం చే యడం జరిగిందని సూపర్‌వైజర్ సందీప్ తెలి పారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులోని రాజ శేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివా ళులర్పించారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించి మరోసారి జీతాలు పెంచిన సియం జగన్మోహ న్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వైసిపీ ప్రభుత్వ తీరును ఎండగట్టిన మాజీమంత్రి సోమిరెడ్డి

**తోటపల్లిగూడూరు, డిసెంబరు 5 ప్రభాతవార్త** కోడూరు పంచాయతీ మజరామహాలక్ష్మీపురం కూడలిలో నిర్వహించిన ఇదేం కర్మ ఆక్వా రైతుల సదస్సు విజయవంతం చేయడంలో తోటపల్లి గూడూరు మండల నేతలు,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మి సురేంద్ర మండలపార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి,సాగునీటి సంఘం అధ్యక్షులు కోడూరు పంచాయతీ టిడిపి కీలకనేత వీరబోయిన గంగాధర్,మత్స్యకార ప్రతినిధి ఆవుల మునిరత్నం,మాజీ ఎంపీటిసి బైనబోయిన శ్రీనివాసులు కలిసికట్టుగా కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.నెల్లూరు పార్లమెంటు టిడిపి ప్రతినిధి షేక్.అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు,మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహాన్‌రెడ్డి, జిల్లాలో ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. దేశం నేతలు బీద రవిచంద్ర,కందుకూరు మాజీ శాసన సభ్యులు శివరామకృష్ణయ్య,పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బొమ్మిసురేంద్ర,మండల అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి,పోలంరెడ్డి దినేష్‌రెడ్డి,ఆర్.వీరేంద్రచౌదరి తమ తమ ప్రసంగాలలో ఆక్వా రైతుల బాధలు వివరించి రాష్ట్రానికి పట్టిన జగన్ వైరస్‌ను ఓటు ద్వారా తొలగించి సోమిరెడ్డి చంద్రమోహాన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఆక్వా రైతులు కావల్‌రెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి,ఆవుల మునిరత్నం,చెరుకూరు శ్రీనివాసులు,ఆక్వా రైతుల ఇబ్బందులను ఏకరువు పెట్టి తెలుగుదేశం రాబోవు ఎన్నికలలో గెలిపించుకోని పక్షంలో నష్టపోతామని పేర్కొన్నారు. చెంచుకిషోర్‌యాదవ్,మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.అబూబకర్,ఊటూకూరు శ్రీనివాసులు,ఊటుకూరు అవినాష్,కంజీ సాయిరాం,బైనబోయిన సుధాకరయ్య,కొమారి శ్రీనివాసులు,శ్రీరాములు,వెంకన్నపాళెం సీతారమాయ్య, పాల్గోన్నారు.

## పౌర్ణమి గరుడ సేవ ఉత్సవంను విజయవంతం చేయండి



**బిట్రగుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రతి నెల పౌర్ణమి రోజు తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా నిర్వహించబోయే గరుడ సేవ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి భక్తులకు విజ్ఞప్తి చేశారు. కొండబిట్రగుంట దేవస్థానంలోని కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే సూచనల మేరకు టిటిడి వైఖానస సంప్రదాయ పద్ధతిలో మాదిరిగా గరుడ సేవ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 8వ తేది సాయంత్రం 6 గంటలకు తొలిసారిగా ప్రారంభించే గరుడ సేవ ఉత్సవంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటారని ఆయన తెలిపారు. ప్రతి నెల పౌర్ణమి తిదులలో నిర్వహించే ఈ ఉత్సవాలలో భక్తులు పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఇవో రాధాకృష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తనిఖీలు



**బిట్రగుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని బోగోలు, నాగులవరం, ఎబికండ్రిక, సోమేశ్వరపురం గ్రామాల్లోని ఎరువుల దుకాణాల్ని సోమవారం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆకస్మికంగా తనిఖీచేశారు. ఇకపై ఎరువుల దుకాణాలలో అనుమతి పొందిన జీరో, ఫారం ద్వారా ఎరువులు తెప్పించుకొని విక్రయించాల్సిందిగా ఆదేశించారు. ఇందుకు విరుద్దంగా విక్రయిస్తున్న 39 వేల 249 రూపాయలకు సంబంధించిన147 బస్తాల ఎరువులు విక్రయానికి అనుమించబోమని స్పష్టం చేస్తూ స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీలలో ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచాలకులు వి.దేవసేనమ్మ, నెల్లూరు వ్యవసాయాధికారి ఎస్.నాగమోహన్,మండల వ్యవసాయాధికారిణి ఎస్.విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## సకాలంలో పరిష్కరించాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** ప్రజల నుంచి అందే స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సంయుక్త కలెక్టర్ కూర్మనాథ్, డీఆర్‌వో సి.వెంకటనారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీల పరిష్కారంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి ప్రతి మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్రతి గురువారం జిల్లా కలెక్టర్లతో సమీక్షిస్తున్నారన్నారు. స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు నిర్ణీత గడవు లోపల పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో చిరంజీవి, తెలుగుగంగ ప్రాజెక్ట్ ప్రత్యేక కలెక్టర్ ఎం.వి.సుధాకర్, డీఆర్‌డీఏ, హౌసింగ్, మెప్మా పీడీలు కె.వి.సాంబశివారెడ్డి, నాగరాజు, రవీంద్ర, విద్యాశాఖ ఆర్‌జెడి ఇన్‌చార్జ్ డీఈవో సుబ్బారావు, డీటీసీ బి.చందర్, మున్సిపల్ ఉప కమిషనర్ చెన్నుడు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, ఆర్‌డబ్ల్యూఎస్ జలవనరుల శాఖ ఎస్ఈలు రంగ వరప్రసాద్, కృష్ణమోహన్, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్‌కుమార్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేరాలకు కేరాఫ్ గా సింహపురి నగరం




**నెల్లూరు,డిసెంబరు5 ప్రభాతవార్త-విద్య** గతంలో ప్రశాంతతకు మారుపేరుగా నెల్లూరు ప్రస్తుతం నేరాలకు, ఘోరాలకు అడ్డాగా మారిందని దీనిని నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం దా రుణమని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరంలోని ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థినిలపై లైంగిక దాడి జరగటం యావత్ సమాజం తలదించు కోవా ల్సిన అంశమన్నారు.డైకస్ రోడ్డులోని ఓవెల్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఆదే పాఠశాల పిఆర్‌ఓ లైంగిక దాడికి పాల్పడటం, ప్రస్తుతం నక్షత్ర పాఠశాలలో 8వ తరగతి విద్యార్థినిని అదే పాఠశాల కరస్పాండెంట్ జీవన్, వ్యాన్‌డ్రైవర్ మహేష్‌లు లైంగికంగా వేదించటం వంటి ఘనటలను చూస్తుంటే విద్యార్థులకు పాఠశాలలకు పంపించాలంటేనే భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఆదనను వ్యక్తపరుస్తుంటే అధికార వైకాపా నాయకులు మాత్రం ప్రెస్‌మీట్‌లు పెట్టి చర్యలు తీసుకో కుండా చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. ఎమి చేసినా తాము తప్పించుకోగలము అనే ధైర్యంలో పాఠశాలల యాజమాన్యం ఇటువంటి అకృత్యాలకు పాల్పడుతన్నాయన్నారు.ఓవెల్ ఘటనలో బాధితురాలిని తమ అధినేత పవన్‌కళ్యాణ్ దగ్గరకు తీసుకువెళ్లి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. నక్ష త్రా పాఠశాల ఘన టలో అధికారులు కేవలం ఫోక్సో చట్టం పెట్టి కేసు బనాయించారని నేరం రుజువు అయితే నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్‌చేశారు. అనంతరం జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు సభ్యసమాజం తలదించుకునే ఘనటలనునగరంలోని పాఠశాలల్లో కేవలం నెల రోజుల వ్యవధిలో రెండు జరగటం విచారకరమన్నారు. ఈ దురదృష్ట సంఘటనలతో రాష్ట్రంలో జిల్లాకు ఉన్న మంచి పేరు పోయిందని ఆదేవన వ్యక్తంచేశారు. నేరాలను నియంత్రించాల్సిన అధికారులు, అధికారపార్టీ నాయుకలు పట్టించుకోక పోవటంతోనే అరాచకాలు, పెరిగిపోతున్నాయన్నారు. ఈ దారుణాలను ఉపేక్షించకుండా నింది తులకు కఠినశిక్షలు విధించి నప్పుడే మరో చోట ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ఉంటా యన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు షేక్.ఆలియా, గుడి హరిరెడ్డి, నాయులు కృష్ణారెడ్డి, పావిత్రి, శ్రీగౌరి, సుల్తాన్‌బాషా, అక్కిశెట్టి శ్రీధర్, జీవన్, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టును కర్నూలుకు తరలిస్తాననడం మంచి పద్ధతి కాదు

**కావలి, డిసెంబరు 5 ప్రభాతవార్త** హైకోర్టును కర్నూలుకు తరలించాలని వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుటిల ప్రయత్నాలు రాష్ట్రానికి మంచిది కాదని తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి, సీనియర్ న్యాయవాది పొట్లూరి శ్రీనివాసులు హెచ్చరికలు చేశారు. సోమవారం ఆయన కావలిలో మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం పాలనలో రాజధాని అమరావతిలో వున్న హైకోర్టును వైసిపి ప్రభుత్వం కర్నూలుకు తరలించాలనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు సృష్టించడం మంచిపద్ధతి కాదన్నారు. హైకోర్టును అమరావతిలోనే వుంచుతామని సుప్రీం కోర్టులో వైసిపి ప్రభుత్వం ప్రకటించడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. అమరావతిలోనే హైకోర్టు వుంటే అన్ని ప్రాంతాల వారికి ప్రయోజనం కలుగుతుందన్నారు. కక్షదారులకు అనుకూలంగా వుంటుందన్నారు. కర్నూలుకు తరలించే ప్రయత్నాల్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పొట్లూరి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## వైసిపి దాడిని ఖండించిన చెంచలబాబుయాదవ్



**ఉదయగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో చెంచబాబు అతిదిగృహంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిచెంచలబాబుయాదవ్ మాట్లాడుతు పొంగనూరులో బిసి నాయకుడు రామ చంద్రయాదవ్ అతని ఇంటిపై వైసిపి గూండాలు దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. జగన్ మోహన్‌రెడ్డి బలహీన వర్గాల వారిని ఆదరిస్తున్నారని ,బలహీన వర్గాలకోసం వైసి ఉంటుందని మాట్లాడుతు బలహీన వర్గాలపై దాడులు చేస్తుంటే ఏ మాత్రం ఖండించకపోవడం వైసిపికి సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డికి బలహీన వర్గాలపై ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్ధమౌతుందని అన్నారు. పుంగనూరులో రాజకీయంగా ప్రజల మద్దతు ఎదుగుతున్న రామచంద్రయాదవ్‌ను భయంతో దాడులతో ఆపలేరని వైసిపికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు.సుమారు 2 కోట్ల రూపాయాల ఆస్తులను ధ్వంసం చేసిన వైసిపి గుండాలు భవిష్యత్తులో వైసిపికి బిసిలు తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 21వ డివిజన్‌లో గడప గడపకు రూరల్ ఎమ్మెల్యే



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్, మాగుంట లేఅవుట్‌లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇంటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకుంటున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా, రాలేదా అని అడిగి తెలుసుకుని, వారికి సంక్షేమ పథకాల ద్వారా వారు పొందిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ అలాగే డివిజన్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలతోనే స్వయంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వారి వద్దకు వెళ్లి అడిగారు. ప్రజల వద్దకే పాలన ప్రవేశపెట్టిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని వలంటీరు వ్యవస్థ ద్వారా నేరుగా లబ్దిదారులకే అందజేస్తున్నారని, తద్వారా ప్రతి ఇంట ఆనందాలు వెల్లువిరుస్తున్నాయని డివిజన్‌లో తిరిగారు. ఈ కార్యక్రమం అనంతరం 21వ డివిజన్ కార్యకర్తలు, నాయకులు, వలంటీర్లు, సచివాలయం సిబ్బందితో కలిసి ఆత్మీయ సమావేశం నిర్వహించి వారికి అల్పాహారాన్ని వడ్డించారు. పై కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, 21వ డివిజన్ కార్పొరేటర్ మెయిళ్ల గౌరి, డివిజన్ ఇన్‌చార్జ్ మెయిళ్ల సురేష్‌రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాలింటర్ కుటుంబానికి ఎన్ఎస్ఆర్ కుటుంబం అండ



**కోవూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త** కోవూరు మండలం లేగుంట పాడు గ్రామంలో ఇటీవల జరిగిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ఇరువురు వాలింటరీల కుటుంబసమస్యలు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దృష్టికి వచ్చాయి.ఈనేపద్యంలో ఆయన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు ద్వారా వాలింటర్ రేష్మా తండ్రి మస్తాన్‌సాహెబ్‌కి క్యాన్సర్ వ్యాధి నివారణకు 25 వేలు,మరో వాలింటర్ ఎస్‌కె సుష్మి భర్త ఎస్‌కె షరిఫ్ ఆపరేషన్ నిమిత్తం 50 వేలు అందజేశారు.ఈ సందర్భంగా వాలింటరీల కుటుంబసభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి,డిసిఎంఎస్ చైర్మన్ వీరచలపతిరావు,ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,మిత్రాసీడ్స్ అధినేత దయాకర్‌రెడ్డి,మహిళాబ్యాంకు సిఇఒ ప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

## ఉదయగిరి పోలీసులకు ఎస్‌పి అభినందనలు



**ఉదయగిరి డిసెంబర్ 5 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ వి గిరిబాబు విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సీతారామపురం మండలం గంగవరంలో ఈనెల 1 వ తేదిన కారు జయమ్మ ఇంట్లో చోరి జరిగిందని తెలిపారు. జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు సిఐ గిరిబాబు,ఎస్ఐ కిషోర్,బృందంగా ఏర్పడి నిందితుడు మన్నెం ఆనంద్‌ను అరెస్టు చేశామని తెలిపారు. అతని వద్ద నుండి 31 గ్రాములు బంగారు,4 వేల రూపాయాలు నగదు రికవరీ చేసినట్లు తెలిపారు.చోరి జరిగిన నాలుగురోజుల వ్యవధిలోనే కేసును చేధించిన సిఐ గిరిబాబు,సీతారామపురం ఎస్ఐ కిషోర్ సిబ్బందిని జిల్లా ఎస్‌పి సిహెచ్ విజయరావు అభినందించారు.కేసు చేదించనందుకు గ్రామ ప్రజలు శభాష్ పోలీస్ అంటు అభినందనలు తెలిపారు.

## అన్ని పే స్కేల్‌లు వెంటనే మంజూరు చేయాలని కమిషనర్‌కు వినతి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** బహుజన టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు నగరశాఖ ఆధ్వర్యంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌కు కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలల్లో పని చేస్తున్న డీఎస్సీ 2016 ఉపాధ్యాయులు 29 మందికి గత ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆరు సంవత్సరాల స్కేలు, డీఎస్సీ 2008 ఉపాధ్యాయులు 90 మందికి 12 సంవత్సరాల స్కేలు వెంటనే మంజూరు చేసి నగరపాలక సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయుల సమైక్యాంధ్ర ఈఎల్స్, నాడు నేడు హెచ్ఎంల ఈఎల్స్‌తో సహా మొత్తం సర్వీస్ రిజిస్టర్‌లో నమోదుపరచి, వారికి రావలసిన అన్ని రకాల అరియర్స్‌ను ఇచ్చిన తరువాత మాత్రమే సర్వీస్ రిజిస్టర్‌లను ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు పంపించాలని సోమవారం వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిలర్, భాస్కరయ్య, నెల్లూరు నగర అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా, ప్రధాన కార్యదర్శి కోలా కిరణ్, కార్యదర్శులు కోనేటి తిరుపతయ్య, తలారి మల్లికార్జున, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు చెరువులో జంతువదను నిషేదించాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 5, ప్రభాతవార్త:** పొదలకూరు పట్టణంలోని విగ్నేశ్వర పురం కాలనీని ఆనుకొని వున్న చెరువులో అక్రమంగా రేకుల షెడ్డు నేరి ్మంచి జంతువదను చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని తక్షణం రేకుల షెడ్డును తొలగించాలని నమామి గంగే రాష్ట్ర ప్రముఖ మిడతల రమేష్ పేర్కొన్నారు.సోమవారం పొదలకూరుకు చెందిన బిజెపి నాయకులు మిడతల రమేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబుకు వినతి పత్రం అందించాఉ.ఈ మేరకు పత్రికాప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతు ప్రతి ఆదివారం రోజును ఆవులను,ఎద్దులను వదించి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారని అన్నారు.కొన్ని సార్లు రేకుల షెడ్డులలోనే జింకు దుప్పి మాంసం పేరుతో ప్రజల్ని మోసం చేస్తు జోరుగా విక్రయాలు జరుపుతున్నట్లు పొదలకూరు పట్టణానికి చెందిన పలువురు పార్టీ దృష్టికి తీసుకొని వచ్చారని చెప్పారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కి పూర్తి వివరాలతో విజ్ఞప్తి చేశామని చెరువులో అక్రమ షెడ్డు నిర్మాణాన్ని వెంటనే తొలగించి గోవదను నిషేదించాలని జిల్లా అధికార గణానికి తెలిపామని అన్నారు.జింకు,దుప్పి మాంసం పేరుతో విక్రయాలపై అధికారులు తనీఖి చేయాల్సిన అవసరం ఉందని వీటికి పాలుపడిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.జిల్లా అధికారులు ఈ విషయంపై తక్షణం చర్యలు చేపట్టకపోతే నమామి గంగే రాష్ట్ర ప్రముఖ్ ఆద్వర్యంలో అక్రమ షెడ్డులనుద ్వంసం చేస్తామని వారు పేర్కున్నారు.

## అశోక్‌రెడ్డి సేవాసమితి వితరణ



**కోవూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త** కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయితీ తిప్ప గిరిజన కాలనీకి చెందిన కామాక్షి అనే గిరిజన మహిళ ప్లేట్లే అందక సోమవారం మృతి చెందింది విషయం తెలుసుకున అశోక్‌రెడ్డి సేవా సమితి నిర్వాహకులు దాతల సహకారంతో వచ్చిన 27 వేలా 8 వందల రూపాయాలను కామాక్షి కుటుంబసభ్యులకు ఎంపిటిసి సభ్యులు నాగరాజు అందజేశారు.ఈ సందర్భంగా బాధితులును ఓదార్చి తన సానుభూతిని తెలిపారు.

## ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం



**బుచ్చి డిసెంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శాంతినగర్‌లో ఆర్‌ఓపాలంట్ నిర్మాణానికి కౌన్సిలర్లు యరటపల్లి శివకు మార్‌రెడ్డి, పఠాన్ నస్రీన్ టెంకాయకొట్టి ప నులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతు ఆర్‌ఓప్లాంట్‌కి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి తెలంగాణా రాజ్యసభ్యులు సురేష్‌రెడ్డి ద్వారా 7 లక్షలతో మంజూరు చేయించారని వారు తెలిపారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యేకి,రాజ్యసభ సభ్యులకు వారు ధన్యవాదాలు తెలిపారు. వైసిపి నాయకులు తిరుమలరెడ్డి, పఠాన్ మహబూభాషా,మల్లికార్జున,ప్రమీలమ్మ,దస్తగిరి, హజరత్తయ్య,హరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం



**కావలి రూరల్, డిసెంబరు 5 ప్రభాతవార్త** కావలి ఫైర్‌స్టేషన్ రోడ్డులోని పెన్షనర్ల సంఘం కార్యాలయంలో సోమవారం కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గడిచిన సంవత్సర కాలానికి సంఘ కార్యక్రమాల జమా ఖర్చుల నివేదిక, గత ఆర్థిక సంవత్సరపు ఆడిట్ రిపోర్టు ఆమోదించారు. సంఘ జిల్లా అధ్యక్షులు ఎస్.యం.గౌస్ ఎన్నికల అధికారిగా, జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.వి.నరసింహమూర్తి ఆధ్వర్యంలో సంఘ ఎన్నికలు నిర్వహించారు. రాబోవు మూడు సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఆకుల రమణయ్య, సహాధ్యక్షులుగా పూడిటాకు రవికుమార్, కార్యదర్శిగా బొందిలి కుమార్ సాయిసింగ్, కోశాధికారిగా యోపూరు వెంకయ్య, ఉపాధ్యక్షులుగా కొణిదెల రఘురామయ్య, వరప్రసాద్, పసుపులేటి నరసింహరావు, బండ్లమూడి రమణయ్య, వినమాల కృష్ణయ్య, సంయుక్త కార్యదర్శులుగా జలజనాభయ్య, ఇమ్మాన్యుయేలు, బిట్రగుంట వెంకయ్య, దుర్గాచారి, షేక్ ఖాలేషా, కార్యవర్గ సభ్యులుగా నరహరి వెంకటేశ్వరరావు, వై.వి.నాగేశ్వరరావు, చలంచర్ల ఉమామహేశ్వరరావు, అళహరి శ్రీనివాసరావు, శిఖరం వెంకట రామారావు, పులగం మదన్‌మోహన్, దాచేపల్లి ఆదిశేషు, ఒరుగంటి సుధాకర్, చేవూరు ప్రభయ్య, పి.రమేష్, దమ్ము సుఖన్య, మొగిలిశెట్టి జమునను ఎంపిక చేశారు.

## పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల ఎంపిక



**కావలి రూరల్, డిసెంబరు 5 ప్రభాతవార్త** పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల ఎన్నికలు కావలి తాలూకా యూనిట్ నందు సోమవారం జరిగాయి. ఎన్నికల అధికారిగా కావలి ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు వ్యవహరించారు. కావలి తా లూకా అధ్యక్షులుగా పిఎస్ఆర్‌కె దీక్షతులు, ఉపాధ్యక్షులుగా వి. నాగేశ్వర వర్మ,ప్ర ధాన కార్యదర్శులు గా డి.వి.నాగరాజు, కోశాధికారిగా యు.భా స్కర్‌రావు, జాయింట్ సెక్రటరీగా ఐ.కిరణ్ కుమార్, డిసి-1గా కె.శీనయ్య, డిసి-2గా జి.రామకృష్ణలు ఎన్నికయ్యారు. వీరి చేత ఎన్నికల అధికారి ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు ప్రమాణస్వీకారం చేయించారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... నెల్లూరు క్రైమ్, సంతపేట, దర్గామిట్ట,బారకాసు, కొండాపురం మండలంకు విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031